క్లుప్తంగా

గురుకుల డిగ్రీ కళాశాలలో నేడు స్పాట్ అడ్మిషన్లు

నాగార్జునసాగర్: స్థానిక మహాత్మాజ్యోతిబా పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో మంగళవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దోస్త్ వెబ్‌సైట్‌లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలని తెలిపారు. ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9640811 664, 9642046006, 9492540363, 8176 65589 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

అవంతిపురం గ్రామ కార్యదర్శిపై విచారణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారితో పాటు ఫిర్యాదుదారుడు సురేష్ హాజరయ్యారు. అయితే, గ్రామ కార్యదర్శి గాయత్రిపై చేసిన ఫిర్యాదును ఉపసంహరించుకుంటున్నాని సురేష్ రాత పూర్వకంగా రాసి ఇచ్చాడు. ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ.. కార్యదర్శిపై చేసిన ఫిర్యాదును సురేష్ ఉపసంహరించుకున్నాడని, నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.

విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

దేవరకొండ : అంబేడ్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన అంబేడ్కర్ యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21నుంచి 30వ తేదీ వరకు దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర ఆంజనేయులు జిల్లా కార్యదర్శి జీవా, నగేష్, కృష్ణ, వెంకటయ్య, అనిల్, సాలయ్య, శ్రీకాంత్, ముత్యాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట గ్రామానికి చెందిన అందుగుల కళ్యాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతుంది. ఇటీవల తన తండ్రితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంతో జరిగింది. దీంతో తండ్రి అక్కడిక్కడే మృతిచెందగా కళ్యాణి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. కల్యాణి చదువుకు ఆటంకం కలగొద్దనే ఉద్దేశ్యంతో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ రూ.30వేల ఆర్థిక సాయఅందించింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులుఅన్వేష్, నరేష్, సాయి, కృష్ణ, వెంకటేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

పెద్దవూర : తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్‌మీడియట్‌లలో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మానె ఉమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బడి మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి, ఇంటర్‌మీడియట్ పూర్తి చేయడానికి సదవకాశం అని అన్నారు. మండలంలోని వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఆసక్తి గల వారు 8919350463 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం శ్రీనివాస్, ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ జి.హిమవంత రెడ్డి, ఎంపీఓ మంగతాయారు, సూపరింటెండెంట్ హఫీజ్, పంకజ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్న పాలక ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు కట్టాల్సిన ఫీజులను పెండింగ్ పెట్టడం దారుణమన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య, నాగేశ్వర్‌రావు, గంగాధర్, వెంకటేష్, నరేష్ తదితరులున్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

- మాయమవుతున్న గుట్టలు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో మట్టికి డిమాండ్
- టిప్పర్‌కు రూ.5వేల నుంచి రూ.6వేల వరకు వసూలు



వెనిగండ్ల శివారులోని ఎర్రగుట్ట తవ్వకాలు



వేంపాడు బీటీ రోడ్డుపై మట్టి డంపర్ల రాకపోకలు

నిడమనూరు : మండలంలో అనుమతుల్లేకుండానే మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఇందిరిమ ఇళ్ల నిర్మాణాలు సాగుతుండడంతో మట్టికి భలే డిమాండ్ పెరిగింది. దీంతో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మరో వైపు సెలవు రోజు వచ్చిదంటే అధికారుల నిఘా ఉండకపోవడంతో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.5వేల నుంచి రూ.6వేలకు విక్రయిస్తున్నారు. గుట్టలమో సెలవు రోజుల్లో, మిగతా సమయంలో బత్తాయి తోటలు, పొలాల వెంట చిన్న చిన్న గుట్టలు(ఏనాలు) తవ్వుతున్నారు. మరో వైపు కొత్త సాగుకు సిద్ధం చేస్తున్నామంటూ.. పట్టా భూముల్లో సైతం మట్టి తవ్వి విక్రయిస్తున్నారు. ప్రధానంగా నిడమనూరు మండలంలోని ముప్పారం, నందికొండవారిగూడెం శివారు, గుంటిపల్లి, వేంపాడు, వెనిగండ్ల, రాజన్నగూడెం, మార్తువారిగూడెం, కుంటిగొర్లగూడెం, తుమ్మడం గ్రామ శివారుల్లోని గుట్టలు తవ్వేస్తున్నారు.

దెబ్బతింటున్న రహదారులు

అక్రమ మట్టి తవ్వకాలతో పలు గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయి. మరో వైపు ప్రభుత్వభూములైన గుట్టలు ఇప్పటికే పలుచోట్ల కబ్జాగురయ్యాయి. తహసీల్దార్‌లు బదిలీ సమయంలో గ్రామ నాయకులు కొందరు ప్రభుత్వ అధికారులు పట్టాలు చేసుకొని ఆయా భూముల్లో జోరుగా మట్టి తవ్వుతున్నారు. ఇదే తరహాలో ముప్పారం గ్రామంలో సర్వే నెంబరు 153లో, వెనిగండ్లలో సర్వెనెంబరు 99లో, మార్తువారిగూడెంలో సర్వె నెంబరు 840 లో 30 ఎకరాల యేనా మీద మట్టి, కుంటిగొర్లగూడెం, గుంటిపల్లి, రాజన్నగూడెం, వెనిగండ్ల గ్రామ శివారులోని గుట్టల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. అధికారులు అక్రమ తవ్వకాలను గుర్తించి ప్రభుత్వ భూములను సంరక్షించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్లు దెబ్బతింటున్నాయి



అక్రమ మట్టి తవ్వకాలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయి. వేగంగా, అధిక లోడు 30టన్నుల మట్టితో రాకపోకలు సాగించే డంపర్లతో వేంపాడు, ముప్పారం, తుమ్మడం రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వెంటనే అక్రమ మట్టి తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేయాలి.

– పున్నా శంకర్, విద్యావేత్త

మట్టితవ్వకాలు అరికట్టాలి



మట్టి తవ్వకాలు, భూమి అక్రమ కబ్జాలతో ప్రభుత్వ భూమి లేకుండా పోయింది. దీంతో సామాజిక అవసరాలకు పశువులు, గొర్రెలు పెంపకానికి లేకుండా పోయాయి. అక్రమ పట్టాలు చేసిన రెవెన్యూ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే భవిష్యత్ అక్రమ పట్టాలు నిలవరించవచ్చు.

– బొజ్జ పుల్లయ్య, సామాజిక ఉద్యమకారుడు

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- అదనపు డీఆర్‌డీఏ నవీన్‌కుమార్



ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీఏ నవీన్‌కుమార్

మాడుగులపల్లి : మండలంలో చేపట్టే ఆయా అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని అదనపు డీఆర్‌డీఏ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎజస్ పథకంపై నిర్వహించిన సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కొలతల ప్రకారం సక్రమంగా వేతనాలను అందించాలన్నారు. మండలంలో 77 పనులకు రూ.3,46,87,348లను ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సరిగా రికార్డులను సక్రమంగా మెయింటేన్ చేయని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి రూ.7వేల జరిమానా విధించారు. గ్రామస్థాయిలో అన్ని రకాల రిజిస్టర్లను పూర్తిస్థాయిలో ఉంచాలన్నారు. విధులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్ చకిలం వేణుగోపాల్‌రావు, క్యూసీ ఫసియొద్దిన్, ఎంపీడీవో సంగీత, ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ చెన్నకేశవ్, ఈసీ బాలునాయక్, సీఏ యాదగిరి, సత్యనారాయణ, శ్రీను, శోభా, సౌజన్య ఉన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ

గుర్రంపోడు : క్రీడలు విద్యార్థుల్లో మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ క్రీడలు యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తాయని అన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ నెల 17, 18 తేదీల్లో తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో జరిగే నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాగిణి, పీడీలు నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పీఈటీలు శ్రీనివాస్‌రెడ్డి, మారయ్య, గంజి సత్యనారాయణ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి



త్రిపురారం అంగన్‌వాడీ సిబ్బంది శిక్షణలో మాట్లాడుతున్న సీడీపీఓ చంద్రకళ

త్రిపురారం : గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సీడీపీఓ నూనె చంద్రకళ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వేములపల్లి, త్రిపురారం, మాడుగులపల్లి మండలాల్లోని గ్రామాల అంగన్‌వాడీ సిబ్బందికి పోషణ్ పక్వాడ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోషకాహారం అందించడంలో తీసుకోవాల్సిన పద్ధతులపై వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్ గోపిశెట్టి మల్లీశ్వరి, వెంకటమ్మ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందచేస్తున్న న్యాయవాది, కుటుంబసభ్యులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ధనావత్ సాయిసిద్ధును అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన వాడపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది రవినాయక్, సాయిసిద్ధు కుటుంబసభ్యులు సోమవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిసిద్ధును ఒక కేసు విషయంలో పోలీసులు అత్యుత్సాహంతో అధికార పార్టీ నాయకుల మాటలు విని అతడి భార్యను కులం పేరుతో దూషించి సాయిసిద్ధును పోలీస్‌స్టేషన్‌లో అప్‌స్టేర్‌లోని చీకటి రూమ్‌లో కాళ్లను తాళ్లతో కట్టి అరికాళ్లపై విపరీతంగా కొట్టి గాయపరిచారన్నారు. సాయిసిద్ధును అక్రమంగా అరెస్ట్ చేసి విపరీతంగా కొట్టిన ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డిపై, ముగ్గురు పోలీస్‌సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ ప్రకాశ్ నాయక్, నాయకులు శ్రీనునాయక్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



భాస్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ : మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాతృమూర్తి తిరునగరు మల్లేశ్వరీ ఇటీవల మృతిచెందారు. సోమవారం పట్టణంలోని వారి నివాసానికి ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లు వెళ్లి మల్లేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి భార్గవ్‌ను పరామర్శించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దండ భాస్కర్ ఇంటికి వెళ్లి భాస్కర్ దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. భాస్కర్ పిల్లలకు తాము ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అదేవిధంగా దండ భాస్కర్ దశదిన కర్మను పట్టణంలోని షాబునగర్ ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు వెళ్లి భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట చిట్టిబాబునాయక్, బాలాజీనాయక్, హతీరాం నాయక్ ఉన్నారు.

బత్తుల తిరుపతయ్యకు నివాళి

హాలియా : పట్టణానికి చెందిన బత్తుల తిరుపతయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమానికి ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్‌నాయక్, ఎంసీ కోటిరెడ్డి వేర్వేరుగా హాజరై మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, మాజీ ఏజీపీ పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు చింతల వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న, వెంపటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, రావుల శ్రీనివాస్, బూడిద గోవింద్ యాదవ్, పంగ లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా పక్కదారి పట్టలేదు

- ఇన్‌చార్జ్ ఏడీఏ సైదానాయక్



మాట్లాడుతున్న ఏడీఏ సైదానాయక్

మిర్యాలగూడ : ఎమ్మెల్యే గన్‌మెన్ లారీ యూరియా లోడ్‌ను పక్కదారి పట్టించినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, అవకతవకలు జరగలేదని, యూరియాను రైతులకు అందించామని ఇన్‌చార్జ్ ఏడీఏ సైదానాయక్ అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 28న మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ఉన్న నాగార్జున జిల్లా సహకార కేంద్రంలో లారీ లోడ్ యూరియా అలాట్ అయిందని ఆ యూరియాను ఆ సొసైటీ పరిధిలోని రైతులకు అందించామని తెలిపారు. మండలానికి కేటాయించిన యూరియా సక్రమంగానే రైతులకు అందించామని తెలిపారు. మాడుగులపల్లి మండలంలో 44వేల ఎకరాల్లో పంట సాగు చేయగా 9 సొసైటీలు ఉన్నాయని, ఇప్పటి వరకు 69.93మెట్రిట్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా 200 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని చెప్పారు. కుక్కడంలో ఉన్న డీలర్ యూరియా ఇవ్వడం లేదని ఫిర్యాదు అందడంతో అధికారులు తనిఖీ చేసి యూరియా అందరికీ అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్‌లో 18,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 11,023 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామన్నారు. ఈ సమావేశంలో ఏఓలు శివరాంకుమార్, కిశోర్‌నాయక్, రుషేంద్రమణి, సరితలు ఉన్నారు.

రైతులకు యూరియా అందించి ఆదుకోవాలి

వేములపల్లి : మండలంలోని రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించకపోవడంతో సాగు చేసిన పంటలకు మొదటి విడత యూరియా చల్లలేదని దీంతో పంట ఎదుగుదల, దిగుబడిపై ప్రభావం చూపి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో కోడిరెక్క వెంకన్న, చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, బొమ్మగాని ఎల్లయ్య, వడ్డెగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి



త్రిపురారంలో తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని పింఛన్‌దారులు సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ మోహన్, నాయకులు రాజ్‌కుమార్, దైద శ్రీనివాస్, దైద వెంకట్, దైద శరత్, వికలాంగుల సంఘం నాయకులు మదన్‌నాయక్, సైదులు, దాసు, శ్రీను, శ్రీనివాస్, నర్సింహ్మ, అప్సర్, బంటు యాదమ్మ, జానకమ్మ, దేవయ్య, భద్రారెడ్డి, విజయ్, సుధాకర్, రాజు, సైదులు, వెంకన్న, లక్ష్మమ్మ, కలీం, అలిమా బేగం, అమినా బేగం, లక్ష్మమ్మ తదితరులున్నారు.

హాలియా : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా పింఛన్లు మంజూరు చేసి, ప్రస్తుతం ఉన్న పింఛన్లను పెంచాలని ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు పోలేని యాదయ్య, మండల ఇన్‌చార్జ్ ఉపాధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, సీపీహెచ్‌పీఎస్(చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ. 4వేలు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్ మంజూరు చేయాలని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శాంతిలాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ప్రచార కార్యదర్శి, వీహెచ్‌పీఎస్ నాయకులు పిల్లి బాలకృష్ణ, వడిత్యా వాలి, రమణయ్య, కొప్పుల రాజు, తక్కెళ్లపల్లి ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లు రూ.6వేలకు పెంచాలి

త్రిపురారం : వికలాంగుల పింఛన్లు రూ.6వేలకు, ఆసరా పింఛన్లు రూ.4వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల వ్యాప్తంగా గ్రామల నుంచి పింఛన్‌దారులతో కలిసి నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పింఛన్‌దారులకు హామీ ఇచ్చిందని, హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పింఛన్‌దారులు



చందంపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వృద్ధులు, వికలాంగులు

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్లు పెంచి అందించాలని వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు పాల్వాయి సుధాకర్, పుట్టల నాగేష్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీహెచ్‌పీఎస్ నాయకులు ధర్నా చేపట్టి అనంతరం తహసీల్దార్ హేమలతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు వెంకన్న, వైకుంఠాచారి, సుజాత, వెంకటమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్టల సందీప్, మొండికత్తి వీరస్వామి, అవిరెండ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలని వినతి

నిడమనూరు : ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేయూత పింఛన్లు పెంచాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) నాయకుడు ఏర్పుల వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకుడు తరి రాము మాట్లాడారు. వికలాంగులకు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు, వృద్ధులు, వితంతువులు, ఒంటిరి మహిళలు, గీత, బీడి, చేనేత కార్మికులకు రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

కొండమల్లేపల్లి : సామాజిక ఫింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వస్కుల శ్రీనుమాదిగ, వస్కుల యాదయ్య, వస్కుల ఇద్దయ్య, అందుగుల జాదనయ్యమాదిగ, వస్కుల బాలకృష్ణ, ఎలిమినేటి అజయ్, అందుగుల శ్రీను, పంది అంజయ్య, దాసరి వెంకటయ్యయాదవ్, బొంత సత్తయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చందంపేట : హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుజ్జ చిన్నా మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి, మాతంగి కాశయ్య, పచ్చిపాల కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా : తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఎంఎస్‌పీ నాయకులు, దివ్యాంగులు



కొండమల్లేపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, పింఛన్‌దారులు

రిజర్వేషన్ల అమలు తీరుపై చర్చలు జరగాలి

చందంపేట : దేశంలో వివిధ వర్గాలకు అందుతున్న రిజర్వేషన్ల అమలు తీరుపై విస్తృత చర్చలు జరగాలని బహుజన రాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు రమావత్ లాలూనాయక్ అన్నారు. మండలంలోని గన్నెర్లపల్లి జీపీలోని ధర్మతండాలో విలేకరులతో మాట్లాడారు. లంబాడీ జాతిలో క్రిమిలేయర్ పద్ధతిని అమలు చేయాలని, అప్పుడే అర్హులైన పేదలకు రిజర్వేషన్ ఫలాలు అందుతాయన్నారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ రిజర్వేషన్ల ప్రక్రియ వెనలుబాటును పదేళ్లకే పరిమితం చేయగా, దేశంలో రాజకీయ అవసరాలు, ఓటు బ్యాంకు కోసం రిజర్వేషన్ల ఫలాలు పెంచుతూ పోతున్నారన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవాళ్లే రిజర్వేషన్ల వెసులుబాటును పొందుతున్నారని, నిరుపేదలకు దక్కడం లేదన్నారు. దేశంలో ఉన్నత స్థాయి పదవులు అనుభవిస్తున్న వారికి రిజర్వేషన్‌లు అవసరమా అని ప్రశ్నించారు.

18 వరకు అడ్మిషన్లకు గడువు

మాడుగులపల్లి : తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ల దరఖాస్తులకు ఈనెల 18 వరకు గడువు ఉందని ఆగామోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏలేటి వినోద్‌కుమార్, సహాయ కోఆర్డినేటర్ నిమ్మనగోటి జనార్దన్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో అడ్మిషన్ కోసం రికార్డు షీట్, ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫొటోలు, కులధ్రువీకరణ పత్రం, ఇంటర్‌లో అడ్మిషన్ కోసం పదోతరగతి మెమో, టీసీ, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణపత్రం, రెండు పాస్‌ఫొటోలతో రావాలని తెలిపారు. ఇతర వివరాలకు 9849262067, 9293738998 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉద్యోగులకు సన్మానం

హాలియా : మండలంలోని పశుసంవర్ధక శాఖలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా పనిచేసి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందిన ఎంఏ హమీద్, వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేసి లైవ్ స్టాక్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందిన పోషం లోకేష్ రెడ్డిని మండల పశువైద్యాధికారి సీహెచ్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎండీ చాంద్, గోపాలమిత్రలు జానపాటి కోటేష్, పసునూరు అనిల్ కుమార్, రాంబాబు, వెటర్నరీ మెడికల్ షాపు యజమానులు తెలకపల్లి శ్రీను, కత్తి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ పట్టణంలోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల అమలుపై చిత్త శుద్ధితో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను,అప్పం వీరయ్య, భిక్షమ య్య, కోటేశ్వరరావు, యాదయ్య, ధశరథగౌడ్, బాలస్వామి, బాబా, శివ పాల్గొన్నారు.